# సంగ్రహణాత్మక మూల్యాంకనం-1 (2022-23)

**ప్రథమ భాష -తెలుగు**

**పార్ట్ ఎ & బి**

**తరగతి:8వ.** **సమయం: 2 గం 45 ని".** **గరిష్ట మార్కులు :80**

---

**విద్యార్థులకు సూచనలు:**

1. ప్రశ్నాపత్రంలో పార్టు ఎ & బి విభాగాలు ఉంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ ఎ పాటు పార్ట్ బి పేపర్ కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నాపత్రం చదువుకోడానికి 15 ని" జవాబులు రాయడానికి 2.30 ని సమయం ఉంటుంది.
4. పార్ట్ ఏ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్ బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నాపత్రంలోనే రాయాలి.
5. అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా రాయాలి.

---

**మార్కులు: 60.** **పార్ట్-ఎ** సమయం:**2**గంటలు

---

**I** అవగాహన- ప్రతిస్పందన **24**మా

**1.**ఈ క్రింది పద్యాలలో ఒకదానికి పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి**.**

దానము చేయ నేరని.........................

..................................................

..................................................

......................యబోజ్యములౌట భాస్కరా.

లేదా

గంట కాలము గడిచిన..........................

..................................................

................ ....................................

............................. బ్రతుకంత వెలిగిపోవు.

ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి**.**

గంగన్న ముందు నడుస్తున్నాడు. అతని నెత్తి మీద ఒక పాత ట్రంకు పెట్టె ఉంది. పెట్టెలో ఏముందో అతడు తెరిచి చూపిస్తే తప్ప మనకు అర్థం కాదు. అతని వెనకాల భార్య నరసమ్మ, కొడుకు నారాయణ, కోడలు వెంకటలక్ష్మి నడుస్తున్నారు. నరసమ్మ చేతుల్లో బట్టల

మూట ఉంది. నారాయణ చేతిలో ఒక చారల సంచి ఉంది. వెంకటలక్ష్మి చంకలో 6 నెలల పసికందు ఉంది. వాళ్ళు బస్సు దిగి నడుస్తున్నారు. నడుస్తున్న రోడ్డు నున్నగా ఉంది. రోడ్డుకు ఇరువైపులా పచ్చని పత్తి పొలాలు సాయంత్రం ఎండకు మెరుస్తూ మందంగా, వీస్తున్న గాలికి రెపరెపలాడుతున్నాయి. కంటికి ఆనినంత దగ్గరలో గుబురు చెట్లు వాటి మధ్య తెల్లటి మేడలు కనిపిస్తున్నాయి. "అదే మనం చేరాల్సిన ఊరు" అంటూ మెల్లగా గొణిగాడు గంగన్న.

**ప్రశ్నలు:** **4×1=4**

2.గంగన్న భార్య పేరేమి?

3. గంగన్న కుటుంబం ఎక్కడికి వెళుతుంది?

4. గంగన్న ట్రంకు పెట్టెలో ఏమున్నది?

5.. పై పేరా నుండి ఒక ప్రశ్నను తయారు చేయండి?

ఈ క్రింది అపరిచిత గద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4×1=4.**

ఒక ఊరిలో వర్షాలు పడడం ఆగిపోయాయి. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదు.యజ్ఞాలు అభిషేకాలు పూజలు కప్పల పెళ్లిళ్లు యంత్రాలు మంత్రాలు అన్ని అయ్యాయి. ఇక ఊళ్లో వానలు పడవని అందరూ ఊరు వదిలి వెళ్ళిపోవాలనుకుంటున్నారు. అప్పుడొక ఋషి వచ్చి ఇక్కడ వర్షం పడుతుందని చెప్పాడు. ఎవరు నమ్మలేదు. మీరు నమ్మకమైన వస్తున్న తీసుకుని రండి వర్షం వస్తుందని చెప్పాడు. ఋషి అందరూ తాము నమ్మిన వస్తువులను తెచ్చారు. ఒక చిన్న పాప మాత్రం గొడుగు పట్టుకుని వచ్చింది. అప్పుడు నిజంగానే వర్షం కురిసింది. జీవితంలో ఎప్పుడూ నమ్మకం పోగొట్టుకోకూడదని చెప్పాడు.

**ప్రశ్నలు:**

6.. వర్షం కోసం ఊరి వాళ్ళు ఏమేం చేశారు?

7. వర్షం వస్తుందని ఎవరు చెప్పారు?

8. ఋషి ఏం చెప్పాడు?

9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

కింది పరిచిత పద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4×1=4.**

పామునకు బాలు చీమకు బంచదార
మేపుకొనుచున్న కర్మ భూమి జనించు
ప్రాక్తనంబైన ధర్మదేవతకు గూడ
నులికిపడు జబ్బుగలదు వీడున్నచోట.

ప్రశ్నలు:

10.కర్మభూమి ఏది?

11.ఇక్కడ చీమల కోసం ఏం వేస్తారు?

12.ధర్మదేవత ఎక్కడ ఉలికి పడుతుంది?

13.పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

క్రింది అపరిచిత పద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **4×1=4**

పెద్దలు విచ్చేసినచో
బద్ధకమునైన దుష్ట పద్ధతినైన్
హద్దెరిగి లేవకున్నను
మొద్దు వలెం జూతురతని ముద్దు కుమారా.

ప్రశ్నలు:

14.మొద్దులా ఎవరిని చూస్తారు?

15.హద్దులు తెలుసుకోవలసింది ఎవరు?

16.ఎవరు వస్తే లేచి నిలబడాలి?

17.పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత. (36 మార్కులు)

క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి. **2×2=4.**

18. పయనం పాఠ్యభాగ రచయితను గురించి రాయండి?

19.. గేయ ప్రక్రియ లక్షణాలను రాయండి?

కింది ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి. **4×8=32.**

20. ఆంధ్ర వైభవం గేయ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి?

లేదా

కష్టజీవుల గురించి కవి పడిన ఆవేదనను సందేశం పాఠ్యభాగం ఆధారంగా సమర్థిస్తూ రాయండి?

21.వీర కుటుంబానికి, దేశానికి చేసిన సేవలను గురించి రాయండి?

లేదా

నా యాత్ర పాఠంలో నీకు నచ్చిన ఒక దర్శనీయ స్థలాన్ని గురించి వర్ణిస్తూ పది వాక్యాలు రాయండి

22. సంఘుసంస్కర్త వీరబ్రహ్మం గారి గురించి రాయండి?

లేదా

తొలి ముస్లిం ఉపాధ్యాయురాలిగా ఫాతిమా షేక్ చేసిన సేవలు గురించి రాయండి?

23. రామప్ప మంచితనం ఆధారంగా మీ గ్రామ పెద్ద మంచితనం గురించి రాయండి?

లేదా

మీరు చదివిన శతక పద్యం ఆధారంగా మధురంగా మాట్లాడడం యొక్క ప్రాధాన్యతను సమర్థిస్తూ రాయండి.?

# సంగ్రహణాత్మక మూల్యాంకనం -*1 (2022-23)*

## ప్రథమ భాష -తెలుగు

## *( పార్ట్ -బి )*

తరగతి***:8***వ.     *(*గరిష్ట మార్కులు***:20 )***     సమయము***: 30***ని*"*

విద్యార్థి పేరు*:----------------------.*     క్రమ సంఖ్య*:--------------*

---

విద్యార్థులకు సూచనలు*:*

***1.*** ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములను బ్రాకెట్లో గుర్తించండి*.*

***2.*** పార్ట్ బి లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలను ఈ ప్రశ్నాపత్రంలోనే రాసి పార్ట్ ఏ సమాధాన పత్రంతో జత చేసి ఇవ్వవలెను*.*

***&***

---

***III.*** భాషాంశాలు***.***     ***20*** మార్కులు***.***

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లో గుర్తించండి*.*     ***20×1=20.***

*24.*రామచిలుకల <u>పోయలు</u> అందరినీ ఆకర్షిస్తుంది*.(*అర్థాన్ని గుర్తించండి*.).*     (   )

ఎ*)* రంగు*.*     బి*)* పలుకు*.*     సి*)* అందం*.*     డి*)* చూపులు

*25.* <u>రణరంగంలో</u> ఎందరో సైనికులు చనిపోయారు*. (* అర్థాన్ని గుర్తించండి*.)*     (   )

ఎ*).* యుద్ధ రంగం     బి*)* శిక్షణస్థలం     సి*)* జైలు     డి*)* ఏది కాదు*.*

*26.* కొడుకు చనిపోవడం తల్లికి <u>కడుపు</u>కోత అయింది*. (*సరైన సమానార్థాలు *)*     (   )

ఎ*)* పొట్ట*,* ఉదరం*.*     బి*)* వృకం*,*ఉరం*.*     సి*)* గర్భం*,* పిండం     డి*)* దేహం*,* శరీరం*.*

*27.* మంచి <u>కార్యం</u> కోసం నలుగురు సహాయం చేస్తారు*. (*సరైన సమానార్థాలు*)*     (   )

ఎ*)* భక్తి*,* ధ్యానం     బి*)* శుభం*,* పుణ్యం     సి*)* గుడి*,* ఆలయం*.*     డి*)* పని*,* క్రియ

*28.* భగవంతుని <u>పాదం</u> వద్ద ఆ <u>గేయభాగం</u> పాడింది*. (*సరైన నానార్థ పదం *)*     (   )

ఎ) పదం బి) చరణం. సి) శృతి. డి) సన్నిధి

29. అతడు <u>జనకుని</u> తో సమానం. బుద్ధిలో <u>బృహస్పతి</u> (సరైన నానార్థ పదం) ( )

ఎ) తండ్రి బి) గురువు. సి) తనయుడు. డి) మామ

30. పరులకు మేలు చేసేవారు <u>దేవతలు</u>. (సరైన వ్యతిరేక పదం). ( )

ఎ) మానవులు. బి) రాక్షసులు. సి) దుష్టులు డి) నీచులు

31. ఆకాశంలో ఎగురుతున్న బెలూన్లు <u>ఆశ్చర్యం</u> కలిగించింది.సరైన వికృతి పదం ( )

ఎ) అక్షరం బి) అసరం సి)ఆ చెరువు. డి)అచ్చెరువు

32. <u>ఓగిరం</u> లేనిదే ఏ జీవి బతకలేదు. సరైన ప్రకృతి పదం ( )

ఎ) ఆహారం బి) నీరు. సి) ఆకలి. డి) ఆకారం

33. ఈ <u>శతాబ్దంలోని</u> భయంకరమైన వ్యాధి కరోనా. పదానికి సరియైన సంధి ( )

ఎ) అత్వ సంధి బి) ఇత్వ సంధి. సి) సవర్ణదీర్ఘ సంధి డి) ఉత్వ సంధి

34. <u>చిట్ట చివరన</u> కూర్చున్న వాడు మా తమ్ముడు. పదాన్ని విడదీసిన రూపం. ( )

ఎ) చివర +చివర. బి) చిట్టా+ చివర. సి) చీర +చివర డి) చిట్ట+చివర

35. ఎర్రకోట అంతా <u>ఎర్రరాళ్లతో</u> నిర్మించారు. సరియైన విగ్రహ వాక్యం గుర్తించండి ( )

ఎ) ఎర్ర యొక్క రాళ్లు. బి) ఎర్ర కొరకు రాళ్లు.

సి) ఎర్రనివైన రాళ్లు. డి) ఎర్రని సంఖ్య గల రాళ్లు

36.వీరను తలుచుకొని <u>తల్లిదండ్రులు</u> గర్వపడ్డారు. పదానికిసరియైన సమాసం ( )

ఎ) ద్వంద్వ సమాసం. బి) షష్టి తత్పురుష.

సి) విశేషణ పూర్వపద డి) ద్విగు సమాసం

37.సుధీర్ ను తల్లిదండ్రులు అడ్డుకున్నారు. సరియైన కర్మణి వాక్యం. ( )

ఎ) సుధీర్ తల్లిదండ్రులచే అడ్డుకోబడ్డాడు బి) తల్లిదండ్రులు సుదీర్ చే అడ్డుకున్నారు.

సి)తల్లిదండ్రులు సుదీర్ ను అడ్డుకున్నారు. డి) సుధీర్ చే తల్లిదండ్రులు అడ్డుకోబడ్డారు.

38. పావు లీటరు పాలలో పాలు ఎన్ని ఉంటాయప్పా.. సరైన అలంకారం. ( )

ఎ) చేకాను ప్రాస బి) వృత్త్యనుప్రాస సి) అతిశయోక్తి డి) శ్లేష

39. కింది ***UUI*** వానిలో కలిగిన పదం ( )

ఎ) రంగు. బి) పలుకు. సి) అందం. డి) రామన్న

40. గయ ప్రాచీనమైనది. గయ ప్రసిద్ధమైనది. తగిన సంయుక్త వాక్యం. ( )

ఎ) ప్రసిద్ధ గయ ఎంతో ప్రాచీనమైనది బి) గయ ప్రాచీన సుందర ప్రదేశం.

సి) గయ ప్రాచీనమైనది, ప్రసిద్ధమైనది. డి) ప్రసిద్ధమైన గయ ప్రాచీనంగా ఉంది.

41. ఔరా ఏమీ ఈ వైపరీత్యము. (ఏ రకమైన వాక్యమో గుర్తించండి) ( )

ఎ) ప్రశ్నార్థక వాక్యం బి) ఆశ్చర్యార్థక వాక్యం

సి) నిషేధార్థకవాక్యం. డి) విధ్యర్థక వాక్యం

42.వీడ్కోలు:(సొంతవాక్యం):________________________________________________

43.పలాయనం.(సొంతవాక్యం)_______________________________________________

విజయోస్తు.....

షేక్ మౌలాలి

ఎం ఏ, బి. యి డి

విశ్వ భారతి స్కూల్ గిద్దలూరు

చరవాణి సంఖ్య: 9154001155